Andhra prabha

Dt- 16/01/24

# నుమాయిష్‌కు సందర్శకుల తాకిడి





హైదరాబాద్, జనవరి 15 (కెఎన్ఎన్) : ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ మెట్రో రైల్ మోడల్ కోచ్‌ను ఒక్క రోజులోనే లక్ష మంది సందర్శించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సెలవు రావడంతో మంగళవారం ఒక్క రోజేలక్ష మంది సందర్శించడంతో మెట్రో స్టాల్ రికార్డు సృష్టించింది. సంక్రాంతి సందర్భంగా సెలవులు రావడంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి వస్తున్న ప్రజలు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన మోడల్ కోచ్‌ను చూసేందుకు ఎగబడుతుండడంతో తొమ్మిది మంది పోలీసులతో కూడిన బృందం ఎలాంటి తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. మోడల్ కోచ్‌ను సందర్శిస్తున్న ప్రజలు మెట్రో కోచ్‌లు, స్టేషన్లు, మెట్రో దారులు, ఛార్జీలు తదితర అంశాలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఎక్కువ మంది సందర్శకులు తమ ప్రాంతాలు, కాలనీల్లో మెట్రో ఏ మార్గం గుండా వెళ్తుందనే అంశంపై దృష్టి పెడుతున్నారు. మెట్రోకు సంబంధించిన పలు విషయాలను విచారించి మరీ అడిగి తెలుసుకుంటున్నారు. మోడల్ కోచ్‌ను సందర్శించే ప్రజలు రద్దీ సమయాల్లో కాకుండా మిగిలిన సమయాలను ఎంచుకొని రద్దీ తగ్గేందుకు సహకరించాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి కోరారు.